ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 24.07.2024 సమయం: 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 వార్షిక బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణా పట్ల వివక్ష పూరితంగా వ్యవహరించిందంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసన సభలో ఈరోజు తీర్మానం ప్రవేశపెట్టారు.
2. RTC కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.
3. కేంద్ర బడ్జెట్ లో కొన్ని రాష్ట్రాల పట్ల వివక్ష చూపారన్న ఆరోపణలను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మాలా సీతారామన్ తోసిపుచ్చారు.
4. తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ రోజు శాసన మండలిలో తెలిపారు.

CM-తీర్మానం:

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 వార్షిక బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణా పట్ల వివక్ష పూరితంగా వ్యవహరించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి శాసన సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. ప్రస్తుతం ఈ తీర్మానంపై సభలో చర్చ జరుగుతోంది. తెలంగాణాకు రావలసిన నిధులను కేటాయించలేదని ఆరోపించారు. శాసనసభా వ్యవహారాల మంత్రి D శ్రీధర్ బాబు తీర్మానాన్ని సమర్థిస్తూ, కేంద్రం తీరు రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించటమేనని, ప్రజలను అగౌరవ పరచటమేనని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని దాదాపు 35 హామీలను అమలు చేసే దిశగా చర్యలు లేవని, తెలంగాణ ప్రస్తావన కూడా లేకపోవటం రాష్ట్ర ప్రజలందరినీ ఎంతగానో బాధించిదని పేర్కొన్నారు. ఇది రాష్ట్రం పట్ల వివక్ష అని మంత్రి పేర్కొన్నారు.

MSL

Lead RTC-CM

RTC కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. RTC కార్మికుల సంక్షేమం, వారి భవిష్యత్, ప్రజా రవాణా సదుపాయాలు తమ బాధ్యతలని ప్రభుత్వం పేర్కొంది. ఈ రోజు శాసన సభ సమావేశాల ప్రశ్నోత్తరాల సమయంలో అధికార-ప్రతిపక్షాల మధ్య RTC ఉద్యోగుల అంశాలపై వాగ్వివాదం జరగటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ విషయం స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని, దీర్ఘకాలం పాటు శాసనసభ్యులుగా ఉన్న BRS సభ్యులు హరీష్ రావు స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించటం సరికాదని అన్నారు. అంతకు ముందు, రవాణా శాఖ మంత్రి మాట్లాడుతూ, RTC కార్మికుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత RTCని నిర్వాహక నష్టాలనుంచి బయటకు తెచ్చినట్లూ, మహాలక్ష్మి పథకం కింద ఇప్పటికే 2 వేల కోట్ల

రూపాయిలను RTC కి అందించినట్లు చెప్పారు. RTC ని గత ప్రభుత్వం అన్ని రకాలుగా నిర్వీర్యం చేసిందని మంత్రి ఆరోపించారు. మూడు వేల పైగా ఉద్యోగాల నియామకాలు చేపట్టినట్లు, ఆక్యుపెన్సీని 95 శానికి పెంచినట్లూ పేర్కొన్నారు. 35 కోట్ల రూపాయిల భారం పడినా, RTC ఉద్యోగులకు 21 శాతం PRC ఇచ్చినట్లు గుర్తు చేశారు. అంతకు ముందు, BRS సభ్యులు హరీష్ రావు ప్రశ్నలు లేవనెత్తుతూ, RTC ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ ను ఎప్పటికీ పూర్తి చేస్తారని అడిగారు. CPI సభ్యులు సాంబశివరావు మాట్లాడుతూ, 50 రోజుల పాటు RTC కార్మికులు సమ్మె చేస్తే అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు.

MSM/MSL

గ్రామాలు -రవాణా

రాష్ట్రంలోని మారుమూల గ్రామాలు, తాండాలు, గూడేలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్టు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకుంటూ మారుమూల తండాలు, గూడేల అన్నిటికీ విద్యుత్తు, రవాణా సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ప్రతి తండాకు, గూడేనికి కనీసం ఒక్క తారు రోడ్డునైనా నిర్మించనున్నట్లు, జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్ కు నాలుగు లైన్ల రహదారిని నిర్మించనున్నట్టు హామీ ఇచ్చారు. గిరిజన ఆవాస ప్రాంతాల అభివృద్ధి పైనే రాష్ట్ర అభివృద్ధి ఆధారపడి ఉన్నదని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. ప్రతీ గ్రామానికి రవాణా, విద్యుత్తు, విద్యా సదుపాయాలు కల్పించనున్నట్టు, కొత్తగా గ్రామ పంచాయతీలుగా మారిన తాండాలకు అన్ని సదుపాయాలు కల్పించనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. అంతకుముందు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ- సీతక్క సమాధానం ఇస్తూ, గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించే విషయమై రెవెన్యూ విభాగంతో సంప్రదించనున్నట్లు చెప్పారు.

(MSL)

సంపూర్ణత అభియాన్ - బైట్

కేంద్ర ప్రభుత్వం అమలుచెస్తున్న సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లాలో విద్యా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనకు ఆరు కోట్ల ఇరవై లక్షల రూపాయల అంచనా వ్యయంతో పనులు చేపట్టినట్టు జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ ఘని తెలిపారు. ఈ పథకం గురించి అబ్దుల్ ఘని ఆకాశవాణితో వివరించారు.

(సౌండ్ బైట్ : అబ్దుల్ ఘని,జిల్లా విద్యా శాఖ అధికారి,నారాయణపేట)

పీటీసీ, నారాయణపేట

నాగర్ కర్నూల్- ఎంపీ మల్లు రవి

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల కోసమే బడ్జెట్ పెట్టినట్లు ఉందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకే రెండు రాష్ట్రాలకు కేటాయింపులు చేశారని ఆరోపిచాంరు. 9 జిల్లాలు వెనుకబడిన జిల్లాలుగా గుర్తించినప్పటికి తెలంగాణకు కేటాయింపులు లేవని.. ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించడంలో తమకు అభ్యంతరం లేదంటూనే తెలంగాణకు కేటాయింపులు లేకపోవడం బాధాకరమని చెప్పారు.

PTC నాగర్‌కర్నూల్

శాసన మండలి-ఉత్తమ్ కుమార్

తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ రోజు శాసన మండలిలో తెలిపారు. మండలి సమావేశాలు ఈ ఉదయం ప్రారంభంకాగానే కొత్తగా ఎన్నికైన నూతన ఎమ్మెల్సీలకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాగునీటి ప్రాజెక్ట్ లపై స్వల్ప కాలిక చర్చ జరిగింది. తుమ్మిడి హట్టి ప్రాజెక్ట్ పై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవాన్ రెడ్డి మాట్లాడుతూ

తుమ్మిడిహట్టి వద్దే ప్రాజెక్టు కట్టాలని... అప్పుడే ప్రాణహిత నది నుంచి పుష్కలంగా నీళ్లు అందుతాయని అన్నారు. ఈ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో 5 వేలకోట్లు కేటాయించాలని కోరారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని,దానికి కారణం మేడిగడ్డ ప్రాజెక్టే అని జీవన్ రెడ్డి విమర్శించారు. మరోవైపు యాదాద్రి భువనగిరి జిల్లాలో గంధమల్ల రిజర్వాయర్ అంశం సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉందని ఈ బడ్జెట్ లో గంధమల్ల రిజర్వాయర్ కు నిధులు కేటాయించాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విజ్ఞప్తి చేశారు. కాగా దీనికి బదులిచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గంధమల్లపై ఇప్పటివరకు రూపాయి పనికూడా జరగలేదని.. గంధమల్ల భూసేకరణపై అధ్యయనం చేస్తున్నాం అన్నారు. స్థానికులు భూసేకరణకు సహకరిస్తే పనులు ప్రారంభిస్తాం అని తెలిపారు గంధమల్ల గ్రామస్థులు ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని..అయితే ఎంత సామర్థ్యంతో గంధమల్ల ప్రాజెక్టను నిర్మించాలనే విషయంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.

(పీటీసీ, హైదరాబాద్)

నాగార్జునసాగర్

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సాగు తాగు నీటి అవసరాల నిమిత్తం నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాల్వల ద్వారా 8,300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో డెడ్ స్టొరేజీ కన్నా 7అడుగుల నీరు తక్కువ ఉన్నప్పటికీ కుడి కాలువకు 5 వేల 496 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 2 వేల 818క్యూసెక్కుల తో పాటు హైదారాబాద్ తాగు నీటి అవసరాల నిమిత్తం ఎస్ఎల్ బీసీ ద్వారా మరో 8వందల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

(పిటిసి, నల్లగొండ జిల్లా)

ఎల్లంపల్లి-వరద

మంచిర్యాల జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు తోడు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా ప్రస్తుతం 12.503 టీఎంసీలకు చేరుకుంది. 7 వేల 579 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉండగా..331 క్యూసెక్కుల నీటిని త్రాగు నీటి అవసరం కోసం విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

(పిటిసి, మంచిర్యాల జిల్లా)

PAR-BUDGET

కేంద్ర బడ్జెట్ లో కొన్ని రాష్ట్రాల పట్ల వివక్ష చూపారన్న ఆరోపణను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోసిపుచ్చారు. ఈ ఉదయం రాజ్యసభ జీరో అవర్ లో ప్రతిపక్ష సభ్యుల ఆరోపణలకు స్పందిస్తూ... కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రతిపక్షం వారు పాలించే రాష్ట్రాలకు బడ్జెట్ లో ఎటువంటి కేటాయింపులు జరపలేదని, ప్రజలను తప్పు దోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని ఆమె అన్నారు. ప్రతి బడ్జెట్ లో ప్రతి రాష్ట్రం పేరు ప్రత్యేకంగా పేర్కొనడం సాధ్యం కాదని, కొన్ని రాష్ట్రాల పేర్లు బడ్జెట్ లో చెప్పనంత మాత్రాన కేంద్ర ప్రభుత్వ పథకాల ఫలాలు ఆ రాష్ట్రాలకు అందడం లేదని భావించరాదని అన్నారు. ఓట్ ఆఫ్ అకౌంట్ బడ్జెట్ కు నిన్న సమర్పించిన కేంద్ర బడ్జెట్ కు మధ్య కాలంలో కేంద్ర కేబినెట్ మహారాష్ట్రలో, పశ్చిమ బెంగాల్ లో అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలియజేసిందని ఆమె చెప్పారు.

NSD